


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 11 డిసెంబర్ 2025 6 పేజీలు






# నేడే మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

- భవితవ్యం తేలేది.. నేడే.!
- గ్రామ పంచాయతీ కుర్చీలో కూర్చునేది... ఎవరో?

**సూర్య కామారెడ్డి టౌన్**

తెలంగాణ మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు అదేవిధంగా గెలిచిన తర్వాత ఉప సర్పంచ్ అభ్యర్థులు అన్నిటిపై ఉహాగానాల మధ్యన...ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు రసవత్తరంగా సాగనున్న పల్లెపోరులో గెలిచేది ఎవరో?. ఓడేది ఎవరో? తేలేదు నేడే ! ఉత్కంఠంగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల అదృష్టం గ్రామపంచాయతీలో జెండా ఎగరవేసేది ఎవరు అనేది, కుర్చీలో కూర్చునేది ఎవరో అని పల్లెల్లో ఆత్రుతగా ప్రజలు ఎదురుచూస్తున్నారు, అభ్యర్థులు మాత్రం ప్రచారం ముగిసిన ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రచారం సోషల్ మీడియా పరంగా జోరు కొనసాగిస్తున్నారు. ఎట్టకేలకు చిట్టచివరికి గెలిచేది మా అభ్యర్థి అని ఎవరికి వారు అంచనా వేసుకుంటున్నారు. (వివరాలు లోపలి పేజీల్లో)





# కాంగ్రెస్లోనే కలహం

- పంచాయతీ ఎన్నికల్లో కొత్త మలుపు.

**సూర్య బాన్సువాడ.**



పంచాయతీ ఎన్నికలు పార్టీల కతీతంగా జరుగుతున్నప్పటికీ, స్థానిక రాజకీయ సమీకరణలు మాత్రం ఎన్నికలకు విభిన్న రంగులు అద్దుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలోనే ఇరు వర్గాలు తలపడ్డ స్థితి కనిపిస్తోంది. దీనితో అసలు పోటీ ఇతర పార్టీలతో కాదని, కాంగ్రెస్ వర్గీయుల మధ్యే నేరుగా తలపడ్డ పోటీ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడు తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్కే బలం ఎక్కువ. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి వర్గం,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం పరస్పరం ప్రతిష్టాత్మకంగా బరిలోకి దిగడం తో శిబిరం రెండు దిక్కులు గా విడిపోయింది. పలు గ్రామాల్లో ఇద్దరు నాయకులకు అనుబంధంగా ఉన్న అభ్యర్థులు పోటీలో నిలవడంవలన ప్రచారం హెూరెత్తుతోంది. బీజేపీ, టీఆర్ఎస్కు చెందిన అభ్యర్థులు కూడా తమ జెండా లు, పార్టీ చిహ్నాలు, ముఖ్య నేతల ఫోటోలతో ఇంటిం టికీ తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తు న్నారు. అయినప్పటికీ, గ్రామ స్థాయి రాజకీయాల్లో కాంగ్రెస్లో వర్గ పోటీ పెద్ద చర్చనీయాంశంగా మారింది. అదే సమయంలో, కాంగ్రెస్కు చెందిన రెండు వర్గాల నాయకులు తమ తమ పక్షానికి చెందిన రాష్ట్ర,జిల్లా స్థాయి నేతల ఫోటోలతో ప్రచారం ముమ్మరం చేయడం తో ఓటర్లు గందరగోళానికి గురవుతు న్నారు.ఎవరు అసలు అధి కారికంగా కాంగ్రెస్ మద్దతుయిచిన అభ్యర్థి? అన్న సందేహంతో పలువురు ఓటర్లు తలలు పట్టుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.రెండు వర్గాలు పరస్పరం ఆధిక్యాన్ని నిరూపిం చుకోవాలనే పోరులో పడడంతో, ఈ ఎన్నికలు భవిష్యత్తులో బాన్సువాడ కాంగ్రెస్ శక్తి సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వర్ని, చందూర్, మోస్రా మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, (మిగతా 2లో)

## మొదటి దశ గ్రామపంచాయతీ
# ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా సజావుగా జరగాలి
- చెక్ లిస్ట్ చూసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు గురువారం ఉదయం నుండి ప్రారంభమవుతున్నాయి. బుధవారం (మిగతా 2లో)



# మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి)**

రోజునడిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా లోని రాజంపేట్, దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు.

మొదటి విడత డిసెంబర్ 11 ఎన్నికల సందర్భంగా
మొత్తం గ్రామ పంచాయతీలు: 167ఎన్నికలు జరుగుతున్న GPs: 157 పూర్తి సంస్థ ఏకగ్రీవంగా ఎన్నికైన GPs: 10
మొత్తం పోలింగ్ స్టేషన్లు1533
ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లు: 1457
పూర్తి సంస్థ ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు: 76
పురుష ఓటర్లు: 1,18,342
మహిళా ఓటర్లు: 1,30,322
ఇతరులు: 4
మొత్తం ఓటర్లు: 2,48,668
సిబ్బంది నియామకం (%ప్లస్రువ-×%):
పోలింగ్ అధికారులు (%రూ): 1848
%ఇతర పోలింగ్ అధికారులు (%రూ): 2501
%గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారి అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలి పారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక
ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలలో , తదితర ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు . ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, అడ్డంకిలేకుండా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సూచించారు.



## పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి.

### - అగ్రోస్ చైర్మన్. కాసుల బాలరాజు

**సూర్య,బీర్కూర్**

పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తెలిపారు. బుధవారం బీర్కూరు మండల కేంద్రంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కాంగ్రెస్ అభ్యర్థి మేకల విట్టల్ తరపున ప్రచారం నిర్వహించారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించామని అభ్యర్థి మేకల విట్టల్ తెలిపారు. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ రాష్ట్రం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విశ్రాంత ఉపాధ్యాయుడైన మేకల విట్టల్ ప్రజాసేవకే ఎన్నికలలో నిలబడ్డారని ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించి బీర్కూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని ఆయన కోరారు. రాబోవు రోజులలో బీర్కూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకరిస్తారని ఆయన తెలిపారు. గ్రామంలో పెద్ద ఎత్తున కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటు వేయాలని ఓటర్ మహాశయులకు అభ్యర్థించారు. ఆయన వెంట స్థానిక నాయకులు తిలకేశ్వరి రఘు, విజయ ప్రకాష్, బసవరాజ్, శశికాంత్, యామ రాములు,సందీప్, లాడేగామ గంగాధర్ ఉన్నారు.

## ఏకగ్రీవ పంచాయితీల్లో కొలువు తీరిన పాలకవర్గం

**సూర్య, వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ఎన్నికల అధికారులు బుధవారం ప్రమాణ స్వీకారం చేయించి ఉపసర్పంచ్ ల ను ఎన్నుకున్నారు. అంక్సాపూర్ గ్రామంలోని సర్పంచ్ గా శ్రీనివాస్ ఉప సర్పంచ్ గా నేరెళ్ల రాజేశ్వర్, జాన్కంపేట సర్పంచిగా నూతుల నూతుల విజయ, ఉపసర్పంచిగా కృష్ణారెడ్డి, జానకంపేట సర్పంచిగా కొలిప్యాక సంతోష్, ఉప సర్పంచ్ గా చెట్టి వినోద్, హనుమాన్ నగర్ సర్పంచ్ గా అల్లపు నడిపి మల్లయ్య ఉపసర్పంచిగా మల్లయ్య ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పాలకవర్గాన్ని సర్పంచ్ లను ఉపసర్పంచులను శాలువులతో గ్రామస్తులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వార్డు మెంబర్లతో కూడా ప్రమాణ స్వీకారం చేయించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు.



## మీ ఇంటి ఆడబిడ్డని. ఆశీర్వదించండి.

### - సర్పంచ్ అభ్యర్థి జ్యోతి.

**సూర్య, బాన్సువాడ రూరల్**



పంచాయతీ ఎన్నికల గుర్తులు రావడంతో అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలు వేగవంతం చేశారు. బాన్సువాడ మండలం దేశాయిపేట గ్రామంలో భూనేకర్ జ్యోతి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి అంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.మీ కుటుంబంలో ఒక్కదాన్ని మర్చిపోకండి కత్తెర గుర్తుకు ఓటేసి అఖండ విజయా న్ని కట్టబెట్టాలని, మీ కష్టసుఖాల్లో మీ వెంటే ఉంటానని ఓటర్లకు వివరిస్తు న్నారు.గతంలో పదవుల్లో ఉన్నప్పు డు చేసిన అభివృద్ధిని మర్చిపోకు అంటూ ముందుకు సాగుతున్నారు. ఓటర్లు కూడా ఆమె వెంట తండోపా తండోలుగా ప్రచార కార్యక్రమాలకు తరలివెళుతున్నా రు.

## గ్రామస్తులకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

### - ఒకసారి అవకాశం ఇచ్చి చూడండి

### - ఇస్రోజ వాడి సర్పంచ్ అభ్యర్థి చిందం మల్లేష్ కురుమ

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే గ్రామస్తులకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి చిన్నం మల్లేష్ కురుమ అన్నారు. బుధవారం ఇస్రోజి వాడి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. గతంలో ఉప సర్పంచ్ గా చేసిన సేవలను గుర్తించుకొని గ్రామ అభివృద్ధికి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎవరు ఎన్ని చెప్పినా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామస్తులు తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులకు నియామక పత్రాల అందచేత

**సూర్య పెద్ద కొడప్గల్**

పెద్ద కొడప్గల్ మండలంలో ఏకగ్రీవమైన నాలుగు గ్రామపంచయతిలైన పోచారం, తలాబ్ తండా, కాటేపల్లి తండా, కుబ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ లకు ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులకు బుధవారం నియామక పత్రాలు అందచేసినట్లు ఎంపీడీవో అభినవ్ చందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ మా పై నమ్మకంతో ఏకగ్రీవం చేసిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ అభివృద్ధి కోసం పాటు పడతామని పేర్కొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పి.ఓ, ఓ.పి.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. ఇదిలాఉండగా, నవీపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎన్నికల పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సందర్శించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ తీరును పరిశీలించారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రైతు మృతి.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



విద్యుత్ షాక్‌తో ఓ రైతు మృతి చెందిన ఘటన మండలంలో లింగంపల్లి కలాన్ గ్రామంలో చోటుచేసుకుంది. ఇంచార్జ్ ఎస్ హెచ్ వో మనోహర్ రావు, కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన రైతు అల్లాపురం లింగయ్య (59) బుధవారం ఉదయం 6 గంటల సమయంలో లింగంపల్లి కలాన్ గ్రామ శివారులో తన వ్యవసాయ పంట పొలంలో తుకంకు నీళ్లు పారపెట్టడానికి వెళ్లాడు, వరితుకానికి పందుల రక్షణ కొరకై తుకం చుట్టు జియో వైరుకు విద్యుత్ సరఫరా జరగడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు ఆయన తెలిపారు.మృతుడి భార్య అల్లపురం లక్ష్మవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎస్ హెచ్ వో మనోహర్ రావు తెలిపారు.మృతునికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు : కలెక్టర్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.

1) ఆధార్ కార్డు
2) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు
3) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్
4) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
5) డ్రైవింగ్ లైసెన్స్
6) పాన్ కార్డ్
7) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు
8) ఇండియన్ పాస్పోర్ట్
9) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
10) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు
11)ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు
12) దివ్యాంగుల గుర్తింపు కార్డు
13) పట్టాదార్ పాస్ పుస్తకం
14) రేషన్ కార్డు
15) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం
16) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్
17) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు
18) ఎం.పీలకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు

పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు.

# అక్క,అయ్య,అవ్వ జర ఒక్క అవకాశం ఈయుండ్రి పల్లెల్లో ఓటర్ల ఇంటి వద్ద పడిగాపులు కాస్తున్న అభ్యర్థులు

- ఏ అభ్యర్థులు వచ్చిన నీకే నా ఓటు అంటూ బురిడీ కొట్టిస్తున్న ఓటర్లు
- హోరా హోరీగా గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం..!

**సూర్య ఎల్లారెడ్డి**

అయ్యా,అక్క,అమ్మ, ఒకసారి అవకాశం ఈయ్యుండ్రి, అంటూ ఓటర్ల ఇంటి వద్ద, పడిగాపులు కాస్తున్నారు అభ్యర్థులు, మన గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా అంటూ ఓటర్లను బ్రతిమిలాడుతున్న పంచాయతీ ఎన్నికల్లో బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థుల అభ్యర్థన. గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ రాజకీయాలు వేడెక్కాయి. గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. అయితే వీరి ప్రచారానికి రెండు రోజులు మాత్రమే గడవు ఉంది. ఈ నెల 14,న రెండవ దశ ఎన్నికల పోలింగ్ జరుగనుంది.

**పగలు ప్రచారం.. రాత్రి విందుబోజనాలు**

అభ్యర్థులు ఓ వైపు పగలు ముమ్మర ప్రచారం చేస్తూనే రాత్రి వేళల్లో వివిధ వర్గాలతో మంతనాలు చేస్తున్నారు. సమభావన సంఘాల మహిళలు, సంఘాలు, కాలనీ ల ప్రజలతో భేటీ అవుతున్నారు. తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. గెలిస్తే చేయాల్సిన పనులపై హామీలు ఇస్తున్నారు. కొంత మంది నేతలు స్వయంగా సొంత డబ్బుతో అభివృద్ధి పనులు




చేపడతామని హామీ ఇస్తున్నారు. కుల సంఘాలతో సమావేశం కావొద్దని ఎన్నికల సంఘం నిబంధనల నేపథ్యంలో రాత్రి వేళల్లో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం ప్రచారం అనంతరం రాత్రి కాగానే ఓటర్లను మద్యంలో ముంచెత్తు తున్నారు. ప్రత్యేకంగా ఎంపిక చేసిన వారిని తమ అనుచరుల ఇళ్లకు రప్పించి దావత్‌లు ఇస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న ఓటర్లకు హోటళ్లలో సిట్టింగ్‌లు, వారి నివాసపు ప్రదేశాలలో విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. వర్గాల వారీగా కుల సంఘాల వారిగా ఓట్లు అడుగుతు కాళ్ళ వేళ్ళ పడుతున్నారు పల్లెల్లో గ్రామాలలో కుల సంఘాలకు వర్గాల వారీగా రాత్రిపూట ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకున,అభ్యర్థుల గెలుపుకై, సర్పంచ్ అభ్యర్థులు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరంగా కొన సాగిస్తున్నారు. ఓటర్లను మభ్య పెట్టడానికి పలు గ్రామాలలో కూడా రాత్రిపూట ప్రజలకు కావల సిన తిను బండారాలను చికెన్ మటన్లతో విందు భోజనాలు పెడుతూ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంకా రెండు రోజులు మాత్రమే ఎన్నికల ప్రచారానికి సమయం ఉండడంతో అభ్యర్థులు తమ యొక్క సమయస్ఫూర్తిని ఉపయోగించి ఓటర్లను తమ వైపు మలుచు కోవడానికి కృషి చేస్తున్నారు అభ్యర్థులు తమ భార్యమనులతో ఇంటింటికి వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెట్టి తాము గెలిస్తే అన్ని రకాలుగా ఉంటామని వేడుకుంటున్నారు ఓటర్లు కూడా భలే తెలివిగా ఈ అభ్యర్థి వచ్చినా మీకే వేస్తాం మీతోనే ఉంటాం అంటూ అభ్యర్థులను బురిడీ కొట్టి స్తున్నారు మరి ఎలా ఉంటుందో అభ్యర్థుల గెలుపు వేచి చూద్దాం.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలి

**-మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్రెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి దీక్షపరుల, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి జెడ్పీటీసీ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక, ధార్మిక మార్గంలో పయనం సాగించాలి. ఆధ్యాత్మికత మానసిక శాంతిని కలిగిస్తుంది" అని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి దీక్షలో 41 రోజులు నియమ నిష్టలతో ఉండటం మంచి పరిణామమని ఆయన అన్నారు.మనోహర్ రెడ్డి ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస్ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గురుస్వాములు ఈశ్వర్ గౌడ్, శశికాంత్ రెడ్డి,నునుగొండ శ్రీనివాస్, కిరణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆలయ పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ అభ్యర్థులను గెలిపించండి

**సూర్య ఇందూరు**



మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకుందామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ పిలుపునిచ్చారు. నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నరాల సుధాకర్ మాట్లాడుతూ... కులాలు, బంధుత్వాలకు అతీతంగా, ప్రలోభాలకు అతీతంగా, మనస్సాక్షిగా బీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకుందామని పేర్కొన్నారు. జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న మనకు 42 శాతం రిజర్వేషన్లు రాబోతుండగా కొందరు అగ్రవర్ణాల వారు అడ్డుకున్నారని పేర్కొన్నారు.బీసీ లందరూ ఏకమైతే దాదాపు 70% పంచాయతీలను వశం చేసుకోవచ్చన్నారు. భవిష్యత్తులో దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలంటే ఈ పంచాయతీ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలన్నారు. ఈకార్యక్రమంలో ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, వాసం జయ,బసవ సాయి,బాలన్న, సురేందర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## " జాతీయ స్థాయికి " ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**సూర్య కామారెడ్డి టౌన్**




తెలంగాణ విశ్వ విద్యాలయం, డిచ్ పల్లి లో ఇటీవల నిర్వహించిన వాలీబాల్ క్రీడలో ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎం.ఉదయ్ కిరణ్ , అబ్దుల్ సమీర్ బి ఏ (ద్వితీయ సంవత్సరం ) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయికి ఎంపికైనట్లు,వీరు ఈనెల12వ తారీకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కాకినాడ లో నిర్వహించే జాతీయస్థాయి క్రీడల్లో కళాశాల నుండి ప్రాతినిధ్యం వహిస్తారని ఇంచార్జి పీడి డాక్టర్ జి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒకేసారి కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావటం ఎంతో గర్వకారణం అని ఉదయ్ కిరణ్, అబ్దుల్ సమీర్ సాధించిన ఈ విజయం కళాశాల కీర్తిని ఇనుమడింపచేసిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు సరైన శిక్షణ, పట్టుదలతో ఎంతటి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరో వీరు నిరూపించారని,వారి కృషి, అంకితభావం అభినందనీయమని, గ్రామీణ ఆణిముత్యాలు జాతీయస్థాయిలో కూడా మెరిసి రాష్ట్రానికి,కళాశాలకు మరింత కీర్తిని తీసుకొస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య ,సీనియర్ అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది మరియు విద్యార్థులు ఉదయ్ కిరణ్, అబ్దుల్ సమీర్ ను ప్రశంసించి అభినందించారు.

**టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో**

## నిర్వాసితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని వీక్లీ మార్కెట్ ప్రాంతంలో గల సర్వేనెంబర్ -6 లో గత 20ఏళ్లగా రేకుల షెడ్డు వేసుకొని నివసిస్తున్న పేద కుటుంబాలకు చెందిన నివాసపు గుడిసెలు షెడ్లను కూల్చి వేయడంతో వారు రోడ్డున పాలయ్యారు ఆ విషయం టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు స్పందించి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నిమ్మ విజయకుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లూ పంపరి శ్రీనివాస్, జూలూరు సుధాకర్,చాట్ల వంశీ, సలీం, శంకర్రావు, గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్, రంగ రమేష్,నర్సిల్ల మహేష్, బల్ల శ్రీనివాస్, కోటి,పందు శ్రీకాంత్, ఆకాష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బోధన్ రెవెన్యూ డివిజన్లో 11వ తేదీన గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు

**సూర్య బోధన్**




బోధన్ రెవెన్యూ డివిజన్లో 11వ తేదీన గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు గాను అన్ని రకాల పకడ్బందీగా భారీ బందోబ స్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలందరు ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన ంగా వ్యవహరిస్తామని, ముఖ్యంగా గొడవలు సృష్టించే వ్యక్తులపై తమ దృష్టి ఉన్నదని, ప్రజలు పోలీసుశాఖ పట్ల ఎంతో స్నేహ భావంతో, నమ్మకంతో ఉంటారని, ఎవరికైనా శాంతిభద్రతలకు సమస్య ఏర్పడితే స్తానిక పోలీసుల కు లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన నిఘా వ్యవస్త ఏర్పాటు చేయడం జరిగిం దని, ఎవ్వరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎల్లప్పుడు పోలీసు వారికి సహకరించగలరని తెలిపారు.ఎన్నికల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు : 1384 మంది సిబ్బందితో భారీ ఏర్పాట్లు నిజామాబాద్ పోలీసు కమిషనర్, అదనపు డిసిపిలు ఇద్దరు, ఏసిపిలు ఐదు మంది, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వు ఇన్స్పెక్టర్లు 17 మంది, సబ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు 71 మంది, ఏఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు 74 మంది, హెడ్ కానిస్టేబుళ్లు 192 మంది, కానిస్టేబుళ్ళు, మహిళా కానిస్టేబుళ్ళు 789 మంది, హోంగార్డులు, మహిళా హోంగార్డులు 233 మంది.

## వృద్ధురాలికి సకాలంలో ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేసిన రాజు

**-రక్తదానం చేసే వారికి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం తక్కువ**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఫకీర్ షేక్ బీ (79) వృద్ధారాలికి ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామానికి చెందిన రాజు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగింది ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండె సంబంధిత వ్యాధులు,కొలస్ట్రాల్, క్యాన్సర్ వంటి వ్యాధులు రావడం జరగదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం వెల్లడి కావడం జరిగిందని నిపుణులు అన్నారు. అపోహాలు విడనాడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.11వ సారి రక్తదానం చేసిన రాజు కు అభినందనలు తెలియజేశారు.

**రెండో విడత పోలింగ్ సందర్భంగా**

## ప్రచార కార్యక్రమాలు నిషేధం

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్న ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్, సిరికొండ, జక్రాన్పల్లి మండలాల పరిధిలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. 44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై మండలాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్. టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## శుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరం

**సూర్య మోపాల్**

పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరమవుతాయని జిల్లా ఆరోగ్య బోధకుడు వెంకటేశ్వర్లు తెలిపారు. బోర్గం (పి) జెడ్పిఎచ్ఎస్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ వైదులపై ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోషకాహార లోపంతో కలిగే నష్టాలను వివరించారు. మెడికల్ అధికారి అజ్మాల్, ప్రధానోపాధ్యాయుడు శంకర్, హెల్త్ సూపర్ వైజార్, రవీందర్, ఏఎన్ఎం లత, ఆశా కార్యకర్తలు సరోజ, లక్ష్మి తదితరులున్నారు.

# మొదటి దశ ఎన్నికల సందర్భంగా కట్టుదిట్టమైన భారీ పోలీసు భద్రత ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రేపు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు కామారెడ్డి, రామారెడ్డి, మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట్, భిక్నూర్, రాజంపేట్, సదాశివనగర్, తాడ్వాయి, పాల్వంచ మండలాల్లో జరగనున్న నేపథ్యంలో పోలీసులు విస్తృత బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. అంతటా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా శాంతియుత వాతావరణంలో సాగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ఎస్పి పర్యవేక్షస్తున్నారు.

ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కామారెడ్డి, రాజంపేట మండలంలోని పోలింగ్ బూతులను స్వయంగా పర్యవేక్షించారు. చిన్న మల్లారెడ్డి,రాజంపేట పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ స్వయంగా అక్కడ విధుల్లో ఉన్న సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో మాట్లాడి ఏర్పాట్లను, తీసుకోవాల్సిన చర్యలను చర్చించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

ఎస్పీ రాజేష్ చంద్ర అధికారులకు సూచిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, బెదిరింపులు లేదా ప్రలోభాలకు ఎట్టి పరిస్థితిలో తావు లేకుండా అవసరమగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సున్నితమైన అధిక ప్రాధాన్యత కలిగిన పోలింగ్ కేంద్రాల్లో అదనపు సిబ్బంది నియమించబడినది అని అందరు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల పరిధిలో అమల్లో ఉన్న 163 %దీచీూా% నిబంధనలను, 100 mtrs లైన్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.

ప్రజలు పూర్తిగా నమ్మకంగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ "ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి బి చైతన్య రెడ్డి కామారెడ్డి, ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్ రావు, ఎస్ఐలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన ఆర్డిఓ పార్థసింహారెడ్డి, తాసిల్దార్ ప్రేమ్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఈనెల 14న నాడు జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిర్వహణ కొరకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను బుధవారం ఆర్డిఓ పార్థసింహారెడ్డి పరిశీలించారు ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ ఏర్పాటు చేయుటకు ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ అధికారి పార్థసింహారెడ్డి, తహసిల్దార్ ప్రేమ్ కుమార్ , స్థానిక ఎంపీడీవో తహరాబేగం కలిసి పరిశీలించారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనువైన కేంద్రంగా ఉందని అందులోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేద్దామని చర్చించారు వారితోపాటు ఎంపీ ఓ ప్రకాష్, మండల సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మూడవ విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడత లో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ సమక్షంలో బుధవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వ హించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ ప్రక్రియలో నోడల్ అధికారి పవన్ కుమార్, జిల్లా పంచాయతీ కార్యాలయం ఏ.ఓ రాజబాబు పాల్గొన్నారు.

## మొదటి విడత సర్పంచ్ వార్డు సభ్యులకు నేడే పోలింగ్ సర్వం సిద్ధం జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



2వ సాధారణ గ్రామ పంచాయితి ఎన్నికలు 2025 సందర్భంగా మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు గురువారం డిసెంబర్ 11 వ తేదిన ఉదయం 7.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

**- కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి**

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గిరెడ్డి మహేందర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గిరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పళ్లెం లింగం గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత కరెంటు వంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ వదులుకుంటే నేడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లా ఉద్దేశం పేదలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలిచి తీరుతారని అన్నారు. కామారెడ్డి జిల్లాలో సైతం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపు సునాయసమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు నాంది పలుకుతుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ చేసిన మోసం పరిపాలనను ప్రజలు గ్రహించారని అన్నారు. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ బలపరిచిన వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.



## నిజామాబాద్ జిల్లాలో రెండు చోట్ల చైన్ స్నాచింగ్

**- హెల్మెట్, ముఖానికి మాస్క్ ధరించి బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు**

**- అడ్రస్ పేరుతో ఒకచోట,ముగ్గు వేస్తుండగా మరోచోట సీసీ కెమెరాకు చిక్కిన దుండగుల ఫుటేజ్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం చైన్ స్నాచర్లు రెచ్చిపోయారు. నగరంలోని రెండు వేర్వేరు పోలీస్ స్టేషన్లో పరిధిలో ఇద్దరు మహిళల మెడలోంచి చైన్ స్నాచర్లు బంగారు గొలుసులు తెంచుకుని పరారైన ఘటనలు స్థానికంగా కలకలం సృష్టించాయి.కాలనీ వాసులు, బాధితుల కథనం ప్రకారం.. నగరంలో నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక నగర్ ఏరియాలో ఉదయం 7.29 నిమిషాల సమయంలో స్వరూప అనే మహిళ ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా బైక్ పై ఇద్దరు దొంగలు అక్కడికి వచ్చారు.హెల్మెట్ ధరించి ఉన్న దుండగుడు బైక్ పై కూర్చుని ఉండగా, వెనకాల ఉన్న మరో దుండగుడు ముఖానికి మాస్క్ నెత్తిపై టోపీ ధరించి ఉన్నాడు.బైక్ వెనకాల ఉండి దిగివచ్చిన సదరు దుండగుడు ఆ మహిళ వద్దకు వచ్చి ఈ అడ్రస్ ఎక్కడా అంటూ నమ్మించి ఆమె మెడలోని రెండు తులాల బంగారు పూసల గొలుసు తెంపుకొని బైక్ పై ఇద్దరు దుండగులు పరారయ్యారు.ఆమె మెడలోంచి బంగారు గొలుసు తెంచిన వెంటనే ఆమె గట్టిగా కేకలు వేసినప్పటికీ చుట్టుపక్కల ఇండ్లలోంచి ఎవరు బయటికి రాకపోవడంతో దుండగులు అక్కడ నుంచి బైక్ పై పరారయ్యారు.మరో ఘటన నగరంలోని కసాబ్ గల్లి ప్రాంతంలో మరో మహిళ ఇంటి ముందు నిలబడి ఉండగా బైక్ పై వచ్చిన దుండగులు ఆమె మెడలో నుంచి సైతం బంగారు గొలుసు తెంచుకొని పారిపోయినట్లు సమాచారం.ఈ రెండు ఘటనల పై బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. అయితే దుండగులు బైక్ పై వచ్చి మహిళ మెడలోంచి బంగారు గొలుసు తెంచుకొని పారిపోతున్న దృశ్యాలు అక్కడ ఉన్న సీసీ కెమెరాలో రికార్డయ్యాయి సీసీ కెమెరాల ఫుటేజ్ లను పరిశీలించిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## హామీలన్నీ నెరవేరుస్తాం

**- ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**సూర్య మోపాల్**

గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఇచ్చిన హామీలను వచ్చే మూడేళ్లలో నెరవేరుస్తామని నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. కులాస్ పూర్, సిర్పూర్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొంత మంది అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రస్థావించడంతో ఆయన స్పందించి మాట్లాడారు. స్థానికంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను తీరుస్తామని చెప్పడానికి ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. భాజపా మద్దతుదారులను గెలిపిస్తే సమస్యలు తిరవన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి చేయడానికి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, ఏ ఎంసీ ఛైర్మెన్ ముప్ప గంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంక్సాపూర్ లో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా పోలీస్ కమిషనర్

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బుధవారం వచ్చారు. ఆయనను ఆలయ పూజారులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన శ్రీ సంత మల్లన్న స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలను చేశారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.సంత మల్లన్న స్వామి విశిష్టతను తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో ఇష్ట గోష్టి నిర్వహించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. అదేవిధంగా గ్రామంలోని పాదరసలింగ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను తీసుకున్నారు. సాయి చైతన్యకు జగతి మహరాజ్ స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాదరసలింగా దేవాలయం యొక్క విశిష్టతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీధర్ రెడ్డి ఎస్సై సంజీవ్ ఉండగా గ్రామస్తులు అంక్సాపూర్ సర్పంచ్ తిట్ల శ్రీనివాస్ , ఉప సర్పంచ్ నేరెళ్ల రాజేశ్వర్, పోరూటి గంగయ్య ,బుట్టి మధు, సోక్కం సంతోష్, పోరిటి శ్రీధర్ , శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ను సన్మానించిన టిపిసిసి జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



బుధవారం రోజున కామారెడ్డి పట్టణంలో కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైనటువంటి డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ గారిని సాదరంగా ఆహ్వానించి శాలువతో సన్మానం చేసి పూల భూకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, మామిళ్ళ అంజన్న,నిమ్మ విజయకుమార్ రెడ్డి, పంపరి శ్రీనివాస్, జూలూరు సుధాకర్,చాట్ల వంశీ, సలీం, శంకర్రావు, గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్, రంగ రమేష్,నర్సిల్ల మహేష్, బల్ల శ్రీనివాస్, కోటి,పండు శ్రీకాంత్, ఆకాష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# వంద శాతం ఓటింగ్ జరిగేలా చూడాలి

**- ఓటు హక్కుకు ఆధార్ ఒక్కటే కాదు వివిధ రకాల గుర్తింపు కార్డులతో ఓటు వేయవచ్చు - జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఓటరు గుర్తింపు కార్డు ఓటరు ఐడి ఒక్కటే ప్రధానం కాదని... ఎన్నికల సంఘం సూచించిన వివిధ రకాల 18 కార్డులను చూపించి కూడా.. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.గ్రామ పంచాయితి ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.18 రకాల గుర్తింపు కార్డుల వివరాలు 1. UIDAI ఆధార్ కార్డుభారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఇచ్చిన ఆధార్. పీహెచ్ఈచ్ (PHC) ఫోటో ఫోటో ఐడెంటిటీగా ఉపయోగించవచ్చు.డ్రైవింగ్ లైసెన్స్ రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు వీటిలో ఉద్యోగులకు జారీ చేసిన ఐడెంటిటీకార్డులు.బ్యాంకులు/TSCAB/DCBs/కోఆపరేటివ్ సంస్థలుఉద్యోగులకు ఇచ్చే ఫోటో సహిత ఐడెంటిటీ కార్డులు. ఆరోగ్య పథకం (హెల్త్ కార్డు)ప్రభుత్వ ఆరోగ్య పథకాల కింద జారీ చేసిన కార్డులు.జాతీయ జనాభా నమోదు (RGI - NPR)- భారత రెజిస్ట్రార్ జనరల్ చేసిన NPR క్రింద ఇచ్చే ఐడెంటిటీ పత్రాలు. MNREGAలో పనిచేసే కార్మికులకు ఇచ్చే కార్డు. కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసినటువంటి ఫోటోతో కూడిన ఆరోగ్య బీమా పథకం కార్డు (ESIC) (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) మాజీ సైనికోద్యోగుల పింఛను పుస్తకం/పింఛను చెల్లింపు ఉత్తర్వు, మాజీ సైనికోద్యోగుల వితంతు/వారిపై ఆధారపడిన టువంటి వారి చెందిన దృవపత్రాలు, వృద్ధుల పింఛను ఉత్తరువు, ఫోటోతో కూడిన వితంతు పింఛను ఉత్తరువులు వంటి ఫోటోతో కూడిన పింఛను పత్రాలు, (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) MLA లు/MLC లకు శాసన సభశాసన మండలి సచివాలయం జారీ చేసినటువంటి ఫోటోతో కూడిన గుర్తింపు



కార్డు.ఫోటోతో కూడిన రేషను కార్డు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకు ముందు జారీ చేసినవి)ప్రాధికార మివ్వబడిన టువంటి అధికారిచే జారీచేసి నటువంటి ఫోటోతో కూడిన ఎస్.సి.ఎస్.టి/బి.సి ధృవపత్రం. (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి) ఫోటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్సు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)ఫోటోతో కూడిన వికలాంగ ధృవపత్రం (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి)పార్లమెంటు సభ్యులకు లోక్సభ/రాజ్యసభ సచివాలయం జారీచేసిన ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు. ఫోటోతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు (ఎన్నికల ప్రకటన తేదీన లేదా అంతకుముందు జారీ చేసినవి వీటితో పాటు ఆన్లైన్ లో కూడా tsec. gov.in అనే వెబ్ సైవట్ నుండి కూడా ఓటరు స్లిప్ ని డౌన్లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# మెదక్‌లో 12వ కిసాన్ షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం

**-ప్రముఖ సినీనటి అనసూయ భరద్వాజ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**







**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మెదక్ పట్టణంలో కిసాన్ గ్రూప్ తన 12వ షాపింగ్ మాల్‌ను ఘనంగా ప్రారంభించింది. ప్రారంభోత్సవాన్ని ప్రముఖ సినీ నటి అనసూయ భరద్వాజ్ చేతుల మీదుగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కిసాన్ గ్రూప్ చైర్మన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఎమ్మెల్సీ అంజిరెడ్డి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారుప్రముఖ సినీనటి అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ:"కిసాన్ మాల్‌లోని తాజా ఫ్యాషన్ కలెక్షన్లు, విశాలమైన షాపింగ్ స్పేస్, కుటుంబం మొత్తం కోసం అందుబాటులో ఉన్న విభిన్న విభాగాలు నాకు చాలా నచ్చాయి. ప్రారంభోత్సవం చేయడం చాలా సంతోషంగా ఉంది. మెదక్ ప్రజలకు ఇక్కడ అద్భుతమైన షాపింగ్ అనుభవం లభించనుంది" అన్నారు.కిసాన్ గ్రూప్ చైర్మన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్. సూర్యనారాయణ గ మాట్లాడుతూ:"మేము మెదక్ ప్రజల అభిరుచులు, డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని కిసాన్ మాల్‌ను రూపొందించాము. నాణ్యత, స్టైల్, వినియోగదారుల సంతృప్తి మా ప్రధాన లక్ష్యాలు. ఈ మాల్ ప్రారంభం ద్వారా స్థానిక వాణిజ్యం, ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయని నమ్మకం. మేము భవిష్యత్తులో మరిన్ని సేవలను కూడా అందించడానికి సిద్ధంగా ఉన్నాము" అన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజల ప్రతిస్పందనప్రారంభ రోజునే మాల్‌కు భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. కుటుంబాలతో వచ్చిన ప్రజలు విభాగాల వారీగా ఏర్పాటు చేసిన కొత్త కలెక్షన్లు, ఆధునిక షాపింగ్ స్పేస్‌ను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. కిసాన్ మేనేజ్‌మెంట్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ మాల్ మెదక్ వాణిజ్య, సేవా రంగానికి కొత్త ఊపును తీసుకురావడమే కాక, భవిష్యత్తులో మరిన్ని సేవలను విస్తరించనుంది.

# జిల్లా పరిషత్ హైస్కూల్, దేవనపల్లి లో వాతావరణం పై అవగాహన

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లాలోని జిల్లా పరిషత్ హైస్కూల్, దేవనపల్లి లో శుక్రవారం మణదీప్ (క్లైమేట్ చాంపియన్ – తెలంగాణ), National Youth Climate Consortium (NYCC) ఆధ్వర్యంలో వాతావరణ మార్పు మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన శిబిరం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమం బ్రింగ్ బ్యాక్ గ్రీన్ ఫౌండేషన్ మరియు యునిసెఫ్ యూవా మద్దతుతో జరిగింది.ఈ కార్యక్రమంలో ఉన్నత తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మణదీప్ విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రభావం, గ్లోబల్




వార్మింగ్, అర్బనైజేషన్ వల్ల ఏర్పడే సమస్యలు, వేస్ట్ సెగ్రిగేషన్ వంటి ముఖ్య అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు, నాలుగు ప్రధాన థీమాటిక్స్తై

1. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ 2. గ్లోబల్ వార్మింగ్
3. అర్బనైజేషన్ 4.వ్యర్థాల వర్గీకరణ

డ్రాయింగ్ మరియు పెయింటింగ్ క్రియేటివ్ ఆర్ట్స్ యాక్టివిటీస్ నిర్వహించబడ్డాయి. విద్యా ర్థులు తమ ఆలోచనలను చిత్రాల రూపంలో అద్భుతంగా వ్యక్తపరిచారు.అలాగే విద్యార్థుల్లో పర్యావరణ అనుకూల అలవాట్లు పెంపొందిం చేందుకు పాత న్యూస్పేపర్తో పేపర్ బ్యాగ్ తయారీ హ్యాండ్స్-ఆన్ యాక్టివిటీ కూడా ఏర్పాటు చేశారు. ప్రతి విద్యార్థి స్వయంగా పేపర్ బ్యాగ్ తయారు చేసి పర్యావరణ పరిరక్షణలో తాము కూడా భాగస్వాములు కావచ్చని నేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీశైలం, రాజు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ అక్రమ మద్యం పట్టివేత

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ లో బుధవారం రాత్రి ఎఫ్ ఎస్ టి టీం అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమ మద్యాన్ని తరలిస్తున్న కారును పట్టుకున్నట్టు , మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఇన్చార్జి ఎ స్ హెచ్ వో మనోహర్ రావు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉంన్నందంన ,ఎన్నికల కోడ్ నిబంధనలకు వ్యతిరేకంగా కారులో మద్యాన్ని తరలిస్తుండగా ఎఫ్ఎస్టి టీం పట్టుకున్నట్టు తెలిపారు. మండల కేంద్రం నుంచి లింగంపేట మండలంలోని శట్పల్లి సంగారెడ్డికి కారులో 8 కాటన్ల బీర్లను సుమారు 12,480 రూపాయల విలువ గల మద్యాన్ని తీసుకెళ్తుండగా ఎఫ్ ఎస్ టీ టీం ఇన్చార్జి ప్రదీప్ పట్టుకున్నట్టు ఆయన తెలిపారు. పట్టుకున్న మధ్యాన్ని, కారును స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్టు తెలిపారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# బాల్యం నుంచే పిల్లలకు ఆధ్యాత్మిక చింతన అలవర్చాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బాల్యం నుంచే పిల్లలకు ఆధ్యాత్మిక చింతన అలవర్చాలని శృంగేరీ శారద పీఠం ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ, తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.=జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో మహాభారత ప్రవచన మహాయజ్ఞం 5 వ రోజు కార్యక్రమంలో జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాభారత ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శృంగేరీ శారద పీఠం ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ గారు మాట్లాడుతూ మనకున్న కొద్ది సమయంలో భగవంతుని చింతనలో గడపాలన్నారు. వ్యర్థమైన విషయాలను వదిలి పెట్టాలని సూచించారు. పూజ గదిలో భగవంతుని ఎదురుగా కూర్చున్న ప్పుడు మనస్సు ఆ దైవంపైనే ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరూ భగవత్ చింతనకు కొంత సమయం కేటాయించుకోవాలని, ఆ సమయంలో ప్రళయం వచ్చినా భగవంతుడే పరిష్కారం చూపుతాడని నమ్మకం కలిగి ఉండాలన్నారు. తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకుని ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, అందరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ సందర్భంగా అందరూ మహాభారత ప్రవచన మహాయజ్ఞం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టివి సూర్యం, వివిధ సత్సంగ్ బృందాలు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత పోలింగ్ బూతులను పర్యవేక్షించిన పోలీసు కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



మొదటి విడత గ్రామ పంచాయతీ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే బోధన్ డివిజన్ పరిధిలోని పోలింగ్ బూతులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ k సాయి చైతన్య ఐపీఎస్ పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానంగా బోధన్ మండలంలోని సాలూరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను మరియు సాలురా మండలం లోని జాడి జమాల్ పూర్, సాలూరా క్యాంప్ , సాలూరా పోలింగ్ కేంద్రాలను మరియు కౌంటింగ్ సన్నాహాలు ఎలా జరుగుతున్నాయో సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ బూతుల సంబంధించినటువంటి అధికారులతో మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ లలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రత ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, ప్రలోభాలు లేదా బెదిరింపులకు తావు లేకుండా కట్టుదిట్టమైన పహారా నిర్వహించాలనీ తెలిపారు. అధిక ప్రాధాన్యత గల, సున్నిత పోలింగ్ స్టేషన్లలో అదనపు సిబ్బంది ని నియమించిన నేపథ్యం లో అప్రమత్తంగా వ్యవహారించాలి అని సూచించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 BNSS అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని ఆదేశించారు. ప్రజలు ధైర్యంగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సిబ్బంది మర్యాదపూర్వకంగా, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.